మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

జూరాలకు జలకళ

గద్వాల ప్రతినిధి జులై 13 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లాకు వరప్రదాయిని గా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు వర్షపు నీటితో జలకళ సంతరించుకుంది. నైరుతి రుతు పవనాల ప్రభావంతో జున్ నెలలో కురిసిన వర్షాలకు కృష్ణా నదిలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల నుంచి వచ్చిన నీటి చేరికతో ప్రాజెక్టుకు జలకళ వచ్చింది. వర్షాకాలం ప్రారంభం నుంచే కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు పమోదయ్యాయి. కర్ణాటక జలాశయాలైన ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల నుంచి వరద పీరు రాకున్నప్పటికీ జూరాల ఎగువ ప్రాంతాలలోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీటితో జూరాల పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. జూరాలకు వస్తున్న వర్షపు నీటిని దృష్టిలో పెట్టుకోని ఇప్పిటికే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డేమ్ దొడ్డి రిజర్వాయర్‌కు పంపు మోటార్ల ద్వారా నీటిని విడుదల చేశారు. అయితే గత వారం రోజుల నుంచి వరద నీటి ప్రవాహం పూర్తిగా తగ్గడంతో పంపు మోటార్లు నిలిపివేశారు. శుక్రవారం సాయంత్రం నాటికి జూరాల ప్రాజెక్టులో 317.670 మీటర్ల స్థాయిలో నీరు నిల్వ ఉంది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి 449 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు వద్ద జలకళ కన్పిస్తోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయినీటి మట్టం 318.516 మీటర్లు, 9657 టీఎంపీలు కాగా ప్రస్తుతం 7971 టీఎంపీలు నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి సాగునీటి సథకాలకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. జూరాలలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వతో పాటు వర్షపు నీరు చేరుతుండడంతో అన్నదాతలు ముందస్తు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. కాని జూరాల పై ఆదారపడిన కుడి, ఎడమ కాలువల ద్వారా సాగుకు నీరు వదలాలని రైతన్నలు కోరుతున్నారు.

సెలవు రోజు పాఠశాలల నిర్వహణ!

- విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెంచుతున్న ప్రైవేట్ యాజమాన్యాలు
- ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలు ఆందోళన చేపట్టిన ఏబీవీపీ
- ఏబీవీపీ సంఘం నాయకులతో శ్లోక పాఠశాల ప్రిన్సిపల్ దురుసు ప్రవర్తన
- పాఠశాలలకు 50 వేల చొప్పున జరిమానా, షోకాజ్ నోటీసులు పంపించాం : ఎంఈఓ మంజులాదేవి

శ్లోకా పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న ఎబివిపి విద్యార్థి నాయకులు

జడ్చర్ల,జులై 13 ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్, కార్పోరేట్ స్థాయి పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ జిల్లా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేశారు. ప్రభుత్వ సెలవు దినమైన రెండవ శనివారం పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థులకు విశ్రాంతి లేకుండా మానసిక ఒత్తిడి పెంచుతున్నారనిఎబివిపి శాఖ ఆధ్వర్యంలో జడ్చర్లలో ఆందోళన నిర్వహించారు. రెండవ శనివారం ప్రభుత్వ సెలవు అని ప్రకటించిన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్లోక సిబిఎస్ పాఠశాల, స్వామి నారాయణ గురుకుల్ పాఠశాల, ఎస్వికేయం ఇంటర్నేషనల్ స్కూల్, యాజమాన్యాలు పాఠశాలను నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎబివిపి జిల్లా బాధ్యుడు సతీష్ శాఖ విద్యార్థులు పట్టణంలోని శ్లోక పాఠశాల వద్దకు చేరుకొని ప్రభుత్వ సెలవు దినమైన రెండో శనివారం పాఠశాల నిర్వహించడంపై యాజమాన్యాన్ని నిలదీస్తూ నిరసనగా పాఠశాల ముందర ఆందోళనకు దిగారు. శ్లోక పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభ ఏబివిపి విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించారు. తాము ట్రెసా ప్రైవేట్ పాఠశాలల సంఘానికి డబ్బులు ఇచ్చామని సెలవు దినాల్లో కూడా తాము పాఠశాలను నిర్వహించే తీరుతామని మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ దబాయించారు. దీంతో ఆగ్రహించిన ఏబీవీపీ విద్యార్థులు పాఠశాల ముందు కూర్చొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెలవు దినాల్లో పాఠశాలలను నిర్వహించకుండా విద్యార్థులకు విశ్రాంతి కల్పించి మానసిక ఒత్తిడి తగ్గించాలన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం : ప్రభుత్వ సెలవు దినమైన రెండవ శనివారంరోజు పాఠశాల యధావిధిగా నిర్వహణ ఉంటుందని పాఠశాల యాజమాన్యాలు మెసేజ్ పెట్టడంతో తాము తమ పిల్లలను పాఠశాలకు పంపామని కాని అకస్మాత్తుగా మీ పిల్లలను వచ్చి తీసుకెళ్లాల్సిందిగా మెసేజ్ పెట్టారని ఆ సమయంలో తాము తమ ఉద్యోగరిత్యా వేర్వేరు ప్రాంతాల్లో ఉంటామని మెసేజ్ చూసి ఉన్న ఫలంగా పనులు వదిలేసి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాల నిర్వహించడం ఆ తర్వాత మధ్యలో విద్యార్థులను వదిలేయడం ఏంటని ఇది పాఠశాల యాజమాన్యం తప్పేదమేనని వారి నిర్లక్ష్యంతో తాము అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాఠశాలలకు రూ.50 వేల జరిమానా....

ప్రభుత్వ సెలవు దినమైన రెండవ శనివారం పాఠశాల నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న జడ్చర్ల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మంజులాదేవి శ్లోక పాఠశాల వద్దకు చేరుకుని పాఠశాల యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘిస్తూ పాఠశాలలు నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాల నిర్వహించొద్దని కఠిన నిబంధనలు ఉన్నప్పటికి జడ్చర్ల పట్టణంలోని శ్లోక పాఠశాల, ఎస్వీకెయం, స్వామి నారాయణ గురుకుల, పాఠశాల యాజమన్యాలు నిబంధనలు బేఖాతరు చేస్తూ రెండవ శనివారం అయినప్పటికి పాఠశాలలు నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమించడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని మూడు పాఠశాలలకు రూ.50 వేల జరిమానా విధించారు. దానితోపాటు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. రూ.50 వేల ఫైన్‌ను డిసిఇబి డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ బోర్డుకు డిడిరూపంలో జమ చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయా పాఠశాలలకు సీఆర్పీల ద్వారా షోకాజ్ నోటీసులను పంపించినట్లు ఎంఈఓ మంజులదేవి తెలిపారు.

ఏబీవీపీ నాయకులతో మాట్లాడుతున్న శ్లోక పాఠశాల ప్రిన్సిపల్

మన ప్రాంత అభివృద్ధికై అహర్నిశలు కృషి

- నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా

గుండాల దేవాలయ పాలక వర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

వెల్దండ, జూలై 13 ప్రభాతవార్త: మన ప్రాంత అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తమ ధ్యేయమైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని గుండాలలో వెలిసిన ప్రాచీన దేవాలయం అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ అభినందన సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని దేవాలయ కమిటీ చైర్మన్ మల్లెపల్లి సందీప్‌రెడ్డితో పాటు పాలక వర్గం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మన ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కల్వకుర్తి ప్రాంత అభివృద్ధితో పాటు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ అన్ని రంగాలను అభివృద్ధి పర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. నూతన కమిటీని ఆమోదించినందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మన ప్రాంత భక్తులతో పాటు ఇతర ప్రాంతాల భక్తులకు భక్తితో పాటు ఆహ్లాదకరంగా ఉండేందుకు నూతన కమిటీ ప్రణాళికలు రూపొందించాలన్నారు. మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి దేవాలయ అభివృద్ధి కొరకు ఒక ఎకర స్థలం విరాళంగా అందిస్తానని హామీ ఇవ్వడం శుభపరిణామమన్నారు. దేవాలయాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన వ్యక్తులను అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు ఆశాదీప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి,మోతిలాల్‌నాయక్, జయప్రకాష్, వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, యాట నర్సింహ్మ, కృష్ణ ముదిరాజ్,ఎర్రశ్రీను ముదిరాజ్,తక్కళ్లపల్లి శేఖర్,కేశమల్ల కృష్ణ,ఆలయ అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, నరహరిశర్మ, శివప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి: మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 13 ప్రభాతవార్త: పారిశుద్ధ్య చర్యలు ఎప్పటికప్పుడే చేపట్టాలని, డ్రైనేజీలో మురుగు నిల్వ ఉండకుండా చూడాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సిబ్బందిని ఆదేశించారు. వార్డు విజిటింగ్‌లో భాగంగా శనివారం ఆయన 49వవార్డు, సుభాష్‌నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, తక్షణ పరిష్కారానికై అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.పూలకుండీలు,పాతటైర్లు, కొబ్బరి బొండాలు, చిన్న గుంతల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంటే లార్వా అభివృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. స్థానిక కౌన్సిలర్ పుష్పవతి, వార్డు పెద్దలు కృష్ణమోహన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన ముగ్గురు బాల కార్మిక విద్యార్థులు

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాము కాటుకు గురైన విద్యార్థులు

గద్వాల ప్రతినిధి జులై 13 ప్రభాతవార్త: జములమ్మ ఆలయం సమీపంలో ఉన్న హరిత హోటల్, ఆర్టీవో కార్యాలయం వెనుక ఉన్న అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం మూత్ర విసర్జనకు వెళ్లిన నలుగురు బాల కార్మికుల విద్యార్థుల్లో ముగ్గురు పాము కాటుకు గురయ్యారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వివిధ మెకానిక్ షాపులలో పనిచేస్తున్న మైనర్ బాలురు, గద్వాల మండలం గోనుపాడు గ్రామానికి చెందిన అనిల్‌కుమార్, కేటిదొడ్డి మండలం తూర్పు తాండాకు చెందిన సంతోష్‌నాయక్, ఐజ మండలం, తనగల గ్రామానికి చెందిన అర్జున్ కుమార్, గద్వాలకు చెందిన వీరేంద్రచార్యులను చైల్డ్ ప్రొటెక్షన్, లేబర్ అధికారులు పట్టుకుని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో వదిలారు. అయితే ఈ నలుగురు చైల్డ్ లేబర్ విద్యార్థులు శనివారం మూత్ర విసర్జనకు బయటకు వెళ్లారు. అక్కడ పాముకాటుకు గురి కావడంతో హుటాహుటిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు క్షేమంగానే ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యంగా ఉన్న అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వంపరంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతూన్నారు.

పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై13 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలన్నింటికి హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలీస్ లైన్ మహబూబ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను చర్చించి పలు తీర్మాణాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ముగిసిన ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులపై చర్చించారు. బదిలీలు పదోన్నతిలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని నివారించాలని జిల్లా విద్యాశాఖకు మౌచకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, ఫలితంగా న్యాయంగా రావలసిన ఉపాధ్యాయులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. పదోన్నతులో ఎస్సీ, ఎస్టీతోపాటు వికలాంగులకు సంబంధించిన రోస్టర్ పాయింట్స్‌ని ముందే ప్రకటించమని కోరినా ప్రకటించకుండానే పదోన్నతులు కల్పించారు. పదోన్నతులలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని, బదిలీలలో భార్యాభర్తల కేటగిరిని అక్రమంగా ఉపయోగించి హెచ్ఆర్ఏ ప్లేసులు పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకొని నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా బదిలీలు పదోన్నతులపై సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచాలని,బదిలీ అయిన సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరుతూ ఉపాధ్యాయ విద్యా రంగానికి సంబంధించిన పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు పి. రవిందర్‌గౌడ్, కె.ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు ఎండి రఫీ, నాగరాజు, కురుమయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. వామన్‌కుమార్ పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ మాజీ ఎంపీ వీహెచ్.హన్మంత్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వీహెచ్.హన్మంత్‌రావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 13 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులను మోసం చేసి 100 కోట్లపైన డబ్బులను కాజేసిన సాయిబాబాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్‌వైభవ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వీహెచ్.హన్మంత్‌రావు ఫిర్యాదు చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీహెచ్.హన్మంతురావు మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఎకరాకు రూ.5లక్షల రూ॥ల చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన డబ్బులను రైతులు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సాయిబాబా అనే వ్యాపారి మీ దగ్గర ఉన్న డబ్బులు వృధాగా ఖర్చు అవుతాయని, మీ భవిష్యత్తు బాగుండాలంటే లక్షకు రూ.2లక్షలు అదనంగా ఇస్తానని నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, కొల్లాపూర్, కల్వకుర్తి, నల్గొండ రైతులను మోసం చేసి 1426 రైతులను,సామాన్యులను మాయమాటలు చెప్పి రూ.100కోట్ల రూ॥లకు పైగా మిత్తికి, డబుల్ ఇస్తానని చెప్పి తీసుకున్నారని, డబ్బులు తిరిగి ఇవ్వాలని రైతులు కొరడంతో బోర్డు తిప్పేయడంతో రైతులు తీవ్ర మోసపోయారన్నారు.రెండేళ్ల క్రితమేపోలీసులకు ఫిర్యాదు చేశామని కానీ నేటికి రైతులు న్యాయం జరగకపోవడంతో బాధితులు వీహెచ్ హన్మంతురావును కలిసి వినతిపత్రం సమర్పించారు.దీంతో ఆయన జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీఎం సొంత జిల్లాలో రైతులకు డబ్బులు ఇవ్వకుండా బోర్డు తిప్పేయడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ స్కాంపైదృష్టి పెట్టిరైతులకు న్యాయం చేయాలనికోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని ప్రతి నెల నాగర్‌కర్నూల్‌కు వచ్చివెళ్తానని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులునర్సింహ్మారెడ్డి, పాపిరెడ్డి, నాగేష్, బసిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు

1500 కేజీల నల్లబెల్లం, 40 కేజీల పట్టిక స్వాధీనం

రాయవరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న నల్లబెల్లం, పట్టిక

లింగాల,జులై 13 ప్రభాతవార్త: మండలంలోని రాయవరం గ్రామంలో శనివారం నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెల్కపల్లి, ఎక్సైజ్ సిఐ రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ రమణయ్య తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జిల్లా ఎక్సైజ్ అధికారిణి గాయత్రి ఆదేశాల మేరకు శనివారం తెల్లవారు జామున తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాయవరం గ్రామంలో దాడులు నిర్వహించగా వడ్డ్యా శ్రీను వ్యవసాయ పొలంలో నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నాటుసారా తయారీ స్థావరాల వద్ద ఒక తుఫాను వాహనం, అందులో 1500 కేజీల నల్లబెల్లం, 40 కేజీల పట్టిక, 10 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకుని, అదేవిధంగా 150 లీటర్ల బెల్లం పానకం పారబోసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ముక్కిడిగుండం గ్రామానికి చెందిన బిజినపల్లి భాస్కర్, రాయవరం గ్రామానికి వడ్డ్యా శ్రీను, ముక్కిడిగుండం గ్రామానికి చెందిన ఆశన్నపల్లి రాంబాబు, కర్ణాటక రాష్ట్రం, గుర్మిట్కల్ గ్రామానికి చెందిన హన్మంతునాయక్‌లపై నమోదు చేసి తుఫాను వాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో జనార్ధన్‌ఎస్సై తెల్కపల్లి,గోపాలరెడ్డి,క్రిష్ణ,నాగార్జున,రాము పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

సమస్యలను వివరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సానుకూలంగా స్పందించిన కలెక్టర్

వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

మక్తల్ టౌన్,జులై 13 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. గత పది సంవత్సరాలుగా అభివృద్ధికై మంజూరైన నిధులు లేక వాటిని కొనసాగించేందుకు భవనాలు, స్థలాలు లేక వెనక్కు వెళ్లిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పర్యటనలో భాగంగా పెద్దచెరువు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ స్థలం ప్రభుత్వ ఆసుపత్రి, గురుకుల బాలికల వసతి గృహం గోడ కూలిపోయి విద్యార్థినిలు టాయిలెట్లకు ఇబ్బంది పడుతున్నారని, మురుగు కాలువ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పశువుల సంత స్థలం, మంజూరైన కోర్టుని మహిళా సమాఖ్య కార్యాలయం కొనసాగించేందుకు పలు విషయాలను,అసంపూర్తిగా ఉన్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దృష్టికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తీసుకెళ్లారు. గతంలో మక్తల్ పట్టణంలో పశువుల సంతకు ప్రసిద్ధి పేరు ఉండేదని స్థలం లేక ప్రస్తుతం మసకబారిందని, ప్రస్తుతం డిగ్రీ కాలేజీ మంజూరైన కొనసాగించేందుకు ఎక్కడ భవనాలు లేకపోవడంతో అరకొరగా వసతులతో మిని స్టేడియంలోని గదుల్లో డిగ్రీ కాలేజీ కొనసాగిస్తున్నామని, మక్తల్ నియోజకవర్గానికి జాతీయ రహదారి అనుసంధానంగా ఉండడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరిగిన కేసులు వస్తుంటాయని ప్రస్తుత ఆసుపత్రి భవనం సరిపడా లేదని అందుకుగాను యు పాయింట్‌గా భవనాన్ని నిర్మించేందుకు దాదాపు 8 ఎకరాలు స్థలం అవసరం ఉందని అందుకుగాను మక్తల్ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇస్తే ప్రస్తుతం మక్తల్‌కు మంజూరైన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో ఎస్టిమేట్లు ప్లాను ప్రపోజల్ పంపిస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా మక్తల్ పశువుల సంతను కొనసాగించేందుకు మక్తల్ పెద్ద చెరువులో ఎగువన ఉన్న ప్రభుత్వ భూమి కేటాయిస్తే అక్కడ ఎమ్మెల్యే నిధుల నుండి అభివృద్ధి పరుస్తానని పట్టణంలో ఉన్న సమస్యలను కలెక్టర్ వివరించగా వీటన్నింటికి సంబంధిత అధికారులో చర్చించి నివేదిక పంపిస్తే తన దృష్టికి తీసుకువచ్చిన పనులన్నింటిని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. మహిళా సమాఖ్య భవనం దగ్గర కలెక్టర్ మొక్కలు నాటారు. మక్తల్‌కు అధికారిక పర్యటనకు రావడం, సమస్యలను అనుకూలంగాస్పందించడంతోఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ స్వర్ణరాజు, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్, చైర్మన్, కౌన్సిలర్లు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదే...

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్...

గద్వాల ప్రతినిధి జులై 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ అన్నారు. గద్వాల నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని బాను హనుమంతు నాయకుడు కేటిఆర్ సూచించారు. త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి, కార్యకర్తలు అందరిని కలుస్తానన్నారు. ఆంజనేయులుగౌడ్ తో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా గద్వాల బిఆర్ఎస్ నాయకులు శనివారం కలిశారు. సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు తన మద్దతుదారులతో కలిసి హైదరాబాద్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసం నందు కలిశారు. అనంతరం గద్వాల్ నియోజకవర్గం రాజకీయ పరిణమాలపై, నియోజకవర్గ సమస్యలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బాసు హనుమంతు నాయుడికి దిషా నిర్దేశం చేశారు. భవిష్యత్తు మనదేనని, నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలవాలని బాసు హనుమంతు నాయుడుకు కేటీఆర్ సూచించారు. త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి కార్యకర్తలు అందరిని కలుస్తానని బాసు హనుమంతు నాయుడుకి తెలిపారు.అంతక ముందు, కేటీఆర్‌కు పూల బొకేను బాసు హనుమంతు నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, నూరు పాషా, తిరుమలేష్, ఎల్లం దొడ్డి రాజు నాయుడు, రాజగోపాల్,బి.నాయుడు, బాసు గోపాల్, భీమేష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బోయ హన్మంతు నాయుడు

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా శివసేనారెడ్డి బాధ్యతలు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 13 ప్రభాతవార్త: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నూతన చైర్మన్‌గా శివసేనారెడ్డి శనివారం గచ్చిబౌలిల

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు ఎమ్మెల్యేల అభినందనలు

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శివసేనరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

కల్వకుర్తి, జూలై13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శివసేనరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి బలయోగి స్టేడియంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యేలు పాల్గొని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శివసేనరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి శివసేనరెడ్డి కృషి చేసి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని అభిలాషించారు.

మందుల సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

మందుల సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూలై 13 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఇందిరనగర్ కాలనీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల ద్వారా మందుల సంఘం నూతన భవన నిర్మాణానికి రూ.8లక్షల నిధులు మంజూరయ్యాయని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మందుల సంఘం నూతన భవనానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మందుల సంఘం సభ్యులచే కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఎస్సీ కమ్యూనిటీ భవనానికి అదనంగా మరో రూ.5లక్షల నిధులు మంజూరు చేయిస్తానని మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నేరటి పద్మ చిన్న, నాయకులు శాన్‌వాజ్‌ఖాన్, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు మబ్బు రామరాజు,నాయకులు చిత్తారిశ్రీను, షాకేర్, మాజీ సర ్పంచులు జిల్లెల్ల రాములు, దామోదర్‌గౌడ్, రాకేష్‌శర్మ, ఏఈ మహేందర్, మందుల సంఘం నాయకులు ఈశ్వర్, నాయకులు పడకంటి వెంకటేష్, శ్రీశైలం, శివ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి, జూలై13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సత్యసాయి మందిర ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం8.30 గంటల నుంచి మధ్యాహ్నం1.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు సత్యసాయి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల రోగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.ఇట్టి అవకాశాన్నిపట్టణంతో పాటు గ్రామీణ ప్రజలుసద్వినియోగం చేసుకోవాలనిసత్యసాయి సేవాసమితి సభ్యులు కోరారు.

కొనసాగుతున్న మొహర్రం వేడుకలు

కౌకుంట్లలో వెండీ ఆభరణాల అలంకరణలో పీర్లు

దేవరకద్ర జులై 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో మొహర్రం వేడుకలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతిఏడాది మండలంలో మొహర్రం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ మొహర్రం వేడుకలకు మండలంలోని ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.ఇటీవల మొహర్ర ం వేడుకలు ఆయా గ్రామాలలో ప్రార ంభమయ్యాయి. మండలంలోని కౌకుంట్ల, గోపన్ పల్లి, పెద్దరాజమూర్,చౌదర్‌పల్లి, జీన్గరాల, గద్దెగూడెం, డోకూర్ గ్రామాలలో మొహర్రం వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహిస్తున్నారు. దాదాపు వారం రోజుల పాటు ఆయా గ్రామాలలో ఈ మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు అలై,బలై అడటంతో పాటుపలుఆధ్యాత్మిక కార్యక్రమాలను పీర్ల చావిడీల వద్ద నిర్వహిస్తారు. వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలోని పీర్ల మజీదులను రకరకాల విధ్యుత్‌బల్బులతో సర్వాంగ సుంద రంగా ముస్తాబుచేశారు.పీర్లను వివిధరకాల వెండీఆభరణాలతో ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా మొక్కుబడి గల భక్తులు పీర్లకు దట్టీలు కప్పి ఫాతెహాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రతి రోజు పీర్ల మసీదుల వద్ద సందడి కనిపిస్తుంది.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గోళి శ్రీనివాస్‌రెడ్డి

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, జూలై 13 ప్రభాతవార్త: వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి యోగా క్షేమాలను అడిగి తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. పార్టీ పరంగా కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, మైసయ్య, భీమయ్యగౌడ్, శ్రీను, భీమరాజు, లాలయ్య, సుభాష్ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఉట్కూర్,జులై 13 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ ఇంటి దగ్గర లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక నిర్వహించారు. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హరినారాయణ భట్టడ్ నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీలు గౌరవ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, అధ్యక్షుడు ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి శంకర్, నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో నూతన అధ్యక్షుడుగా వంశీధర్‌రెడ్డి, కార్యదర్శి వసంత్‌కుమార్, కోశాధికారి నరసింహ రాజుగౌడ్,నూతన సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.లయన్స్ క్లబ్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారు చేసినట్లు సేవలను గుర్తు చేశారు. అలాగే డాక్టర్లను శాలువాతో సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. కార్యక్రమంలో లయన్ సభ్యులోదోమ సుధాకర్,అనిల్,శ్రీనివాసులు,లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్

అమరచింత జులై 13 ప్రభాతవార్త : జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు చెరుకు రైతులకు క్వింటాలుకు 4800 ఇవ్వాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అమరచింత జోనల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రాజన్న మాట్లాడుతూ, చెరుకు రైతులకు క్వింటాలుకు 4800 ఇవ్వాలని అనేకమార్లు కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చిన యజమాన్యం స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చెరుకు పంట వేయడం వల్ల 12 నెలల కాలం పాటు చెరుకు పంట వేస్తే రైతుకు 3400 మాత్రమే వస్తుందని అలాగే రైతులు వరి పంట పండిస్తే 8 నెలలో 5600 ఆదాయం వస్తుందని ఆయన అన్నారు. కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యం నిర్లక్ష్యం కారణంగా రైతులు చెరుకు పంట పండించాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కృష్ణవేణి ఫ్యాక్టరీ

సమావేశంలో మాట్లాడుతున్న చెరుకు రైతులు

యజమాన్యం చెరుకు రైతుల డిమాండ్లను పరిష్కరించి చెరుకు రైతులకు న్యాయం చేయాలని లేనిచో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, వాసారెడ్డి, బి రాజు, అరుణ్ కుమార్, వీరితోపాటు వివిధ గ్రామాల చెరుకు రైతులు పాల్గొన్నారు.

దేవరకద్రలో ఘనంగా గోరింటాకు సంబురం

- సాంప్రదాయరీతిలో ఆషాడమాసం పూజలు
- భక్తులతో కళకళలాడిన వాసవీమాత ఆలయం

దేవరకద్ర,జులై 13 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శనివారం గోరింటాకు సంబురాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా ఈ పూజలను ఆర్యవైశ్యులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా మహిళలు ఈ సంబరాలను భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాలమద్య ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఏడాది ఈ వేడుకలను ఆర్యవైశ్య మహిళలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆన వాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆర్యవైశ్య జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మంజులరాణి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వాసవీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

ఈ సందర్భంగా మహిళలంతా గోరింటాకు ఆకులను తీసుకవచ్చి గోరింటాకును చేతులకు పెట్టుకొని సంబరపడ్డారు. అనంతరం ఆనందోత్సాహాల మద్య ఈ వేడుకను జరుపుకొన్నారు. వాసవిమాత అమ్మవారికి అర్చకుడు హరి శంకరశర్మఅధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవిమాత అమ్మవారి ఉత్సహ వాగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించి ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సమక్షంలో ప్రభుత్వ పథకాలు అమలు

అడ్డాకుల,జులై13 ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు ఎదురు చూడాల్సిన అవసరం లేదని ప్రజల సమక్షంలోనే సంక్షేమ పథకాలు కొన సాగుతాయని ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని చిన్నమునగల్‌చేడు, పెద్దమునగల్‌చేడు, కన్మనూర్ గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు ప్రభుత్వం తరపున మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పథకాలు లబ్ది పొందాలంటే ప్రజా ప్రతినిధుల ఇండ్ల అధికారుల చుట్టు తమ పనులను మానుకొని ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి రోజులు కనుమరుగయ్యి ప్రజల సమక్షంలోనే ప్రభుత్వ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేదల పట్ల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, అధికారులు, మండలపార్టీ అధ్యక్షులు తోట్‌శ్రీహరి, గంగుల విజయమోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు శరత్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అగ్గిరాములు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మొహరం ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

కోయిల్‌కొండ,జులై 13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ప్రసిద్ధి గాంచిన మొహరం ఉత్సవాలను మతాలకతీతంగా ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీకాంత్ సూచించారు. శనివారం గ్రామస్తులతో ఆయన మోహరం ఉత్సవాలను పురస్కరించుకొని శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. మొహరం ఉత్సవాల సందర్భంగా బీబీ ఫాతిమా పీరును దర్శించుకోవడానికి వచ్చి వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మతాలకతీతంగా జరిగే పీర్ల పండగను సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బి. కృష్ణయ్య, మాజీ ఎంపిపి వై.మహెందర్‌గౌడ్, జి. రాజ్‌కుమార్, నాయకులు పిట్లశేఖర్, డి. నారాయణగౌడ్, నిర్వాహకులు జాఫర్, ఫజల్ రెహమాన్, సోహెల్, యూనోస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్

15న వాల్మీకి మాజీ ప్రజా ప్రతినిధులకు సన్మానం

సన్మాన కార్యక్రమానికి అహ్వానిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

ఇటిక్యాల జులై 13 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గంలో 7 మండలాల నుండి ప్రజా ప్రతినిధులగా పనిచేసిన వాల్మీకి మాజీ ప్రజాప్రతినిధులకు ఈనెల 15 వ తేదీ సోమవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఏజిఆర్ ఫంక్షన్ హాల్ లో వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమానికి ఏపీకి చెందిన వాల్మీకి మంత్రులు.ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలను కూడా ఆహ్వానించినట్లు తెలంగాణ ఐక్య వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి మద్దిలేటి ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మీ శ్రీనివాసులు ధర్మవరం మాజీ సర్పంచ్ మధు నాయుడు.మల్లికార్జున నాయుడు తదితరులు తెలిపారు ఇప్పటికే మంత్రి కాల్వ శ్రీనివాసులు మాజీ మంత్రి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయారాం .ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గుడిసె కృష్ణమ్మ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు ఇంకా పలువురు హాజరుకానున్నట్లు వారు తెలిపారు .సాన్మాన సభ కార్యక్రమం సందర్భంగా వాల్మీకులను ఏకతాటిపై నడిపించి వాల్మీకి హక్కులను సాధించుకునేందుకు అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాల్మీకులు ఎన్నికలో పోటీ చేసెందుకు కూడా సిద్ధం కావాలని వాల్మీకులకు పిలుపు ఇవ్వడం జరుగుతుందన్నారు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ వి. రాజమహెందర్‌రెడ్డి

తెల్కపల్లి,జులై 13 ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సిఎల్‌ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ వి. రాజమహెందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఎల్‌ఆర్ విద్యా సంస్థలో చదువుతున్న ఆర్జీ రెడ్డి సహకార జూనియర్ కళాశాల, గోవర్ధన్‌రెడ్డి, డిగ్రీ కళాశాల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్య, కరికులం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా పాటల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ మర్యాద ప్రకాశ్‌రెడ్డి, ఎస్. సందీప్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన సిబ్బంది

కస్తూర్బా పాఠశాల ఆవరణలో చెత్తను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ఆత్మకూర్ జులై13 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామ సమీపంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలలో చెత్త పేరుకుపోయిన విషయాన్ని శుక్రవారం రోజు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్ళడంతో తక్షణమే చర్యలు చేపట్టాలంటే ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామపంచాయతీ సిబ్బంది తక్షణమే స్పందించి శనివారం రోజు కస్తూర్బా పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించడమే కాకుండా ప్రహరీ గోడ సమీపంలో పేరుకుపోయినటువంటి మురుగునీటిని సైతం తరలించి విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి అంటురోగాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశించిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి పరిశుభ్రతను పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగారావు నాయక్ పంచాయతీ సిబ్బంది. తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీపోచమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

అమరచింత జులై 13 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీకృష్ణ నగర్‌లో వెలసిన శ్రీ పోచమ్మ బోనాల ఉత్సవాలు ఈ నెల 23న జరిగే సందర్భంగా శనివారం శ్రీ పోచమ్మ ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోసిరి విష్ణు, ఉపాధ్యక్షులుగా జింక రవి, కే రాజు, ప్రధాన కార్యదర్శిగా, కురువ రఘు, కోశాధికారి, తాటికొండ రమేష్, సలహాదారులుగా పెద్ద కిష్టన్న, కురువ గోపి, పెద్దవి మల్లన్న, కొత్త బాయి కురుమన్న, ఫకీర్ అన్న, మంగ వెంకటన్న, వీరితోపాటు కమిటీ సభ్యులుగా బాయికాడి రాజు, చిన్న రాయుడు, పుట్టపల్లి అశోక్, మద్దూరు నరసింహ, శివన్న, మంగ గోవర్ధన్, తిరుమలేష్, సిద్ధప్ప, చిన్న సాయిలు, రవి ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన పోసిరి విష్ణు యాదవును కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అయూబ్ ఖాన్ శాలువతో ఘనంగా సన్మానించారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

కంటి వైద్య శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, జూలై 13 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో 19 నుంచి 27వ తేదీ వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ కంటివైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి శుక్లాలకు సంబంధించిన ఆపరేషన్లు చేయబడుతాయని, దీని కోసం దాదాపు రూ.10లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, సైదులు,శేఖర్, బాలరాజు,అంజి,పంతులనాయక్, లక్ష్మణ్, నరేందంగౌడ్, వెంకట్‌రెడ్డి, వెంకట్‌నాయక్, వెంకట్‌రాం, రమేష్‌నాయక్, మల్లయ్య, కొండలుయాదవ్, నారాయణ, అల్లాజీతో పాటు తదితరులు ఉన్నారు.

అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు సౌకర్యం

మహబూబ్‌నగర్, జులై 13 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరికి ఆర్టీసి శుభవార్త తెలిపింది. ఎన్నో పవిత్రమైన అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించింది. అందలోనూ గురుపౌర్ణమి రోజు జులై 21న చేస్తే టిజిఎస్‌ఆర్టీసి వారు 10 ప్రత్యేక బస్సులు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పట్టణాల నుండి నడిపించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా అరుణాచలేశ్వరుని దర్శనం కోసం సౌకర్యవంతమైన పుష్‌బాక్ సీట్లు కలిగిన కొత్త బిఎస్6 సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసింది. టిక్కెట్లు ధర పెద్దలకు రూ.3600లు, పిల్లలకు రూ.2400లుగా నిర్ణయించారు. దారిలో కాణిపాకం, నెల్లూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని 21న అరుణాచలగిరి దర్శనం చేసుకుని ఈనెల 22న ఉదయం తిరుగు పయనమవుతారు. ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకోవడానికిడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌ఆర్‌టిసిఆన్‌లైన్.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని మహబూబ్‌నగర్ ఆర్టీసి ఆర్‌ఎం శ్రీదేవి సూచించారు. బస్టాండ్లలోని రిజర్వేషన్ కౌంటర్ ఇతర వివరాల కొరకు 94416258,7383837102, 8309314790,7383827638 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎస్‌టియు టిఎస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రావు ఎన్నిక

ఉప్పునుంతల,జులై 13 ప్రభాతవార్త: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీధర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన అత్యవసర సమావేశంలో సంఘం నాయకులు మురళి అధ్యక్షతన, రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వతరెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ గతనెల రోజులుగా వివిధ రకాల యాజమాన్య పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించడం పట్ల వారి ప్రత్యేకంగా అభినందించారు. గతనెల ఎస్టీయు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సుదర్శన్ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో బల్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న కొత్త శ్రీధర్‌రావును ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బాధ్యులు ప్రత్యేకంగా అభినందించారు. శ్రీధర్ రావు 22 సంవత్సరాలుగా అచ్చంపేట, బల్మూరు మండలాల్లో అధ్యక్ష, కార్యదర్శి పదవులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్నారు. వివిధ సేవా కార్యక్రమంలో పనిచేయడం పట్ల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాడుగుల పర్వత్‌రెడ్డి, సదానందంగౌడ్, జిల్లా అధ్యక్షుడు మురళి గత 20 సంవత్సరాల కాలంలో ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసి సంఘమే పరమావధిగా ఉండి పదవి విరమణ పొందిన మామిళ్ళ సుదర్శన్‌ను ముందుకు నడిపిస్తూ ఎంతో బాధగా పని చేశారని వారు గుర్తించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త శ్రీధర్‌రావు ఎన్నిక పట్ల ఎస్టీయూ సంఘం సభ్యులు అభినందించారు. సమావేశంలో పోకల సతీష్, ఈశ్వర్, రమేష్, సత్యనారాయణ, లక్ష్మారావు, అర్జునయ్య, హనుమంత్‌రెడ్డి, కర్ణాకర్, సురేష్, బాబు, నందకిశోర్ యాదవ్, నారాయణగౌడ్, మధుసూదన్‌రెడ్డి, నరసింహ, కాశన్న, రవిశేఖర్, ఒగ్గు సుదర్శన్, బాలస్వామి, రాజేశ్వర్, విష్ణు, అనిల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న యూత్

సీఎంబీ చర్చి నూతన కమిటీ ఎన్నిక

సీఎంబీ చర్చి నూతన కమిటీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని సీఎంబీ చర్చ్ నూతన కార్యవర్గాన్ని శనివారం చర్చ్ జనరల్ బాడీ సమావేశాన్ని ఎలక్షన్ ఆఫీసర్స్ జీసీ టెరిటోరియల్ డైరెక్టర్ సమక్షంలో ఓటింగ్ ద్వారా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీఎంబీ చర్చి నూతన కమిటీ చైర్మన్‌గా పి.ఈ.సంపత్‌కుమార్, వైస్ చైర్మన్‌గా డీఎన్.సామ్యూల్, సెక్రటరిగా పీ.ఎస్.విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎన్.డీ.దినకర్, ట్రెజరర్‌గా వీడబ్ల్యూ సైమన్, ఈసీ మెంబర్లుగా ఈడీ.విశ్వప్రసాద్, కే.సాంసన్, బీఎన్.సంపత్‌కుమార్, కే.సునిల్‌రాజ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌పీఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ సీఎంబీ చర్చ్‌ను అధ్యాత్మికంగా ముందుకు నడిపించడానికి తానుఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. సంఘాన్ని ఐకమత్యంగా ఉంచుతూ సంఘ కార్య కళాపాలాన్ని సజావుగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఫోటో గ్రాఫర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ

ఆత్మకూర్ జులై 13 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని శనివారం రోజు ఆత్మకూరు సిఐ శివ కుమార్ మండల ఫోటోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు. ప్రస్తుత సమాజంలో ఫోటోగ్రాఫర్లకు క్రమేపి పని భారం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గుర్తి ఫోటోగ్రాఫర్లు నడుచుకోవాలని ఆయన హితోప లికారు. ఫోటోగ్రాఫర్లకు పోలీసు డిపార్ట్‌మెంట్ నుండి ఏ విధమైన సహాయ సహకారాలు అవసరమైన సంపూర్ణంగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఐ శివకుమార్ ఎస్సై నరేందర్లు తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల సంఘంఅధ్యక్షులు మన్యం, ఉపాధ్యక్షులు జగన్ ఆరేపల్లి శ్రీనివాసులు తదితరులు సిఐ, ఎస్సైలను సత్కరించారు.

యువకుడిపై ఇసుక ట్రాక్టర్‌తో హత్య ప్రయత్నం

ట్రాక్టర్‌తో మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన దృశ్యం

మిడ్జిల్, జులై 13 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వాడేల గ్రామం నుండి రాత్రి వేళలో అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేశారని వాడాల గ్రామానికి చెందిన మధు తెలిపారు. అదే వాడాల గ్రామానికి చెందిన బిల్ల రమేష్, బిళ్ల బీరయ్య గ్రామంలో ఉన్న దుందుభి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో వారి డాక్టర్లతో ఇసుకను తరలిస్తుండగా గ్రామ ప్రజలైన మధు అతనితో పాటు మరికొంతమంది యువకులు వెళ్లి అడ్డుకోగా దుర్మార్గంగా ప్రవర్తించి ట్రాక్టర్‌తో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టి చంపుతామని బెదిరించారని వారు తెలిపారు. ఈ ప్రమాదం తృటిలో తప్పి స్వల్ప గాయాలతో బయట పడ్డామని వారన్నారు. ఈ సంఘటన మిడ్జిల్ నుంచివెల్జాల వెళ్లే వేముల గేటు దగ్గర మార్గంలో జరిగిందని వారు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ట్రాక్టర్‌ను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై బాలకృష్ణ తెలిపారు.

వ్యాపారులందరు కలిసి మెలిసి ఉండాలి

వ్యాపార సంఘం కమిటీని సన్మానించిన దృశ్యం

మిడ్జిల్, జులై 13 ప్రభాతవార్త: వ్యాపారస్తులందరూ కలిసి మెలిసి ఉండి పలు సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని వ్యాపార సంఘం మండల అధ్యక్షుడు గంజి కృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రం దగ్గర నూతనంగా ఎన్నికైన వ్యాపార సంఘం కమిటీని సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి రెండవ, నాల్గవ శనివారం పని దినములు వ్యాపార సముదాయంలో మూసేయడం జరుగుతుందని మండలంలో ఉన్నటువంటి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. వ్యాపారంలో త్వరలో భీమా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు అధ్యక్షుడు గంజి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సుధా బాల్‌రెడ్డి, రాజేశ్వర్ గంజి శేఖర్, చింతకాయల నరసింహ, ఎల్ఐసి శ్రీనివాసులు, రమేష్, కేశవ్, నమస్తే శ్రీనివాసులు, భీమరాజు, సిద్దిచ, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూ ఆక్రమణపై విచారణ చేయాలి

బాధిత రైతాంగానికి న్యాయం చేయాలి

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

బిజినేపల్లి, జులై 13 ప్రభాతవార్త: నంది వడ్డెమాన్ గ్రామంలో అవుసలోనికుంటలో భూమి కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ అవుసలోనికుంట శికం భూమి సర్వే నంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా వేముల శ్రీనివాసులు ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. 30 ఏళ్ల క్రితం బోర్లు వేసిన రైతుల పంట పొలాలను ఆక్రమించుకున్నట్లు వివరించారు. కెఎల్ఐ కాల్వకు డబ్బులు చెల్లించిన స్థలాన్ని కబ్జా చేసి రైతుల పంట పొలాలకు రోడ్డు మార్గం లేకుండా చేశాడని విమరించారు. సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని అధికారులు చర్యలు తీసుకోనట్లయితే ఈ ఘటనపై త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో వీరస్వామి, సుదర్శన్, చిన్నకుర్మశ్రీనివాస్, రత్నయ్య, సుబ్బయ్య, శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య, శాంతయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పెన్షనర్లకు బకాయిలను తక్షణమే చెల్లించాలి

మక్తల్, జులై 13 ప్రభాతవార్త: పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, విశ్రాంత పీఈటీ బి. గోపాలం డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్‌కు రావలసిన నాలుగు డిఆర్‌లను వెంటనే ప్రభుత్వం నగదు రూపంలో అందించాలని, పెన్షనర్స్‌కు నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. లైఫ్ సర్టిఫికెట్ అందించని వారు ఈ నెల చివరిలోగా ఎస్‌టిఓ ఆఫీస్‌లో అందించాలని కోరారు. పెన్షనర్స్‌కు భవన నిర్మాణం కొరకు 300 గజాలు ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.సంజన్న, బి.భాస్కర్, సిద్ధి లింగయ్య, సూర్యప్రకాష్, సుజాత, విద్యావతి, నర్సమ్మ, అరుణ, ఉమ, నాగిరెడ్డి, గోవిందు, తులసప్ప, రామచందర్, సత్యనారాయణ, మల్లికార్జున్, దేవన్న, లింగయ్య, ఖాదర్‌భాషా, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆశన్న 50మందిరిజిస్టర్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ ప్రిన్సిపాల్‌కు విద్యా కమిషనర్ ప్రశంస

హాస్టల్ నిర్మాణానికి నివేదిక సమర్పణ

వచ్చే బడ్జెట్‌లో మంజూరుకు కమిషనర్ హామీ

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను ప్రశంసిస్తున్న కమిషనర్

బిజినేపల్లి, జులై 13 ప్రభాతవార్త : పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఇటీవలే అటానమస్ (స్వయం ప్రతిపత్తి) లభించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. విద్యారాణి తమ అధ్యాపక బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ దేవసేనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బందిని ప్రశంసించిన కమిషనర్ దేవసేన అటానమస్ కోసం కృషి చేసిన ప్రిన్సిపాల్ డా.ఎస్. విద్యారాణిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థినిలకు హాస్టల్ భవనం నిర్మించేందుకు రూ.5 కోట్ల 35 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరుతూ నివేదికను సమర్పించారు. కమిషనర్ దేవసేన తక్షణమే స్పందించి వచ్చే ఏడాది బడ్జెట్‌లో ఖచ్చితంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అనంతరం జాయింట్ డైరెక్టర్లు ప్రొ॥జి. యాదగిరి, ప్రొ॥ డిఎస్ఆర్ రాజేందర్‌సింగ్‌లను కలిసిన వారు కళాశాల తరపున సన్మానించారు. ప్రొ॥ రాజేందర్‌సింగ్ గతంలో పాలెం డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పని చేశారని, వారు చేసిన కృషితో కళాశాలకు ప్రహారీగోడ, రూసా నిధుల అదనపు తరగతి గదులు, కంప్యూటర్, ల్యాబ్, ఆడిటోరియం నిర్మించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో లైబ్రేరియన్ కృష్ణయ్య, అధ్యాపకులు డా.నాగరాజు, శివ, యాదగిరి, మనోజ్‌కుమార్‌లు ఉన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు, పాలెం పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు హాస్టల్ మంజూరుకై హర్షం వ్యక్తం చేశారు.

అరుణమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

■ ఐద్వా నాయకురాలు జ్యోతి

సమావేశానికి హాజరైన ఐద్వా నాయకురాలు జ్యోతి

మిడ్జిల్, జులై 13 ప్రభాతవార్త: మహిళా హక్కుల కోసం వారి సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన అమరజీవి కామ్రెడ్ అరుణమ్మ ఆశయాలు మరువలేనని వాటిని నిరంతరం కొనసాగించాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు జ్యోతి తెలిపారు. పేద ప్రజల కోసం పోరాటం చేసి ప్రజల తరపున ఎన్ని నిర్బందాలు పెట్టిన అక్రమ కేసులు బనాయించిన జైల్లో పెట్టిన భయపడకుండా నిరుపేద మహిళ తరపున నిలబడిన అమరజీవి కామ్రేడ్ మాజీ సర్పంచ్ అరుణమ్మ 4వ వర్ధంతి సందర్భాన్ని వాడాల గేటుతంగెళ్ల రామ్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. నర్సింలు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఎ. రాములన్న మాట్లాడుతూ ప్రతి పేద మహిళల తరపున అలుపెరగని పోరాటం చేస్తూ జిల్లాలో నాయకత్వంలోను కుటుంబ బాధ్యత విషయంలోనూ సక్రమంగా నిర్వహించి జ్ఞాపకాలను మిగిల్చి వెళ్లిపోయిందని వారు తెలిపారు. అరుణ ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అనంతరం పదవ తరగతిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం నిర్వహించారు. వాడియాల జానుగుడ్ల బాలయ్య, వెంకటయ్య, సుధాకర్, మరికొంత మంది వక్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సంతాపం ప్రకటిస్తున్న సభ్యులు

జడ్చర్ల, జులై 13 ప్రభాతవార్త: ఇటీవల జడ్చర్ల మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో జడ్చర్లలో ఆకస్మికంగా మరణించిన గోరంట్ల నారాయణ యాదవ్, ఏపీజీవీబీ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఇరివెంటి శ్రీకాంత్ శర్మల కుటుంబ సభ్యులను బిసిసేన, గిరిజన విద్యార్థి సేన, ఎమ్మార్పీఎస్, ఎన్ఎఫ్ఆర్ ఫౌండేషన్ టీం మెంబర్స్ కలిసి సంతాపం తెలిపారు. స్వర్గస్థులైన ఇరువురికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శనివారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ బహుజనులను నిరంతరం చైతన్య పరుస్తూ రాజ్యాధికారం దిశగా అడుగులు వేయిస్తున్న బిసి జన బాంధవుడు, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ తండ్రి నారాయణ, ఏపీజీవిబి బ్యాంకు ద్వారా నిరుపేదలకు సాయం చేసిన శ్రీకాంత శర్మల మృతి ఎంతో బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్, చీకూరు శ్రీనివాసులు, ప్రీతం, జివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, ఎమ్మార్పీఎస్ బీమ్రాజ్, బిజెపి నాయకుడు నర్రా ప్రతాప్‌రెడ్డిలు విచ్చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఆర్ ఫౌండేషన్ టీమ్ మెంబర్స్, లక్ష్మణ్, బిసి సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సాలెటి వెంకటేష్, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు నిరంజన్, నాయకులు మల్లేష్, శ్రీశైలం, శ్రీను, రాధాకృష్ణ, రాము, శ్రీను, రామస్వామి, శివ, వెంకటేష్, బాలస్వామి, సుధాకర్, గొడుగు నర్సింహులు, గోపాల్, మంగలి శ్రీను, మంగలి రమేష్, ఎన్ఎఫ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ నర్రా ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

◆ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

గద్వాల ప్రతినిధి, జులై 13 ప్రభాతవార్త: అన్ని దానాల కన్నా గొప్ప దానం అన్నదానం గొప్పదని మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గద్వాల తిరుపతి ట్రస్టు అన్నపూర్ణాదేవి నందు గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సతామణికి ట్రస్ట్ చైర్మన్ మరిడి శ్రీకాంత్ శాలువా తో సత్కరించారు. బండ్ల జ్యోతి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి పేద ప్రజలకు వడ్డించడం జరిగింది గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో వివిధ రకాల రోగాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలవడానికి వచ్చిన వారు మధ్యాహ్నం భోజనం చేయాలంటే వంద రూపాయలు ఖర్చు అవుతుంది. గద్వాల తిరుపతి ట్రస్టు ద్వారా ఏర్పాటు చేయడం వల్ల ప్రతిరోజు దాతల సహకారంతో పేద ప్రజల ఆకలి తీర్చడం చాలా సంతోషం వార్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు నాడు, పెళ్లి రోజులను వృద్ధాఖర్చు చేయకుండా పేద ప్రజలకు తనకు తోచిన సహాయం చేయాలి అని సూచించారు. భవిష్యత్తులో ఈ గద్వాల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈసేవా కార్యక్రమం మరింత ప్రసిద్ధి చెందాలని ఇంకా ఈ ట్రస్టు ద్వారా అనేకమైనా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మధుమతి రాధా, గద్వాల తిరుపతి ట్రస్ట్ చైర్మన్ మరిడి శ్రీకాంత్, యువ నాయకులు పవన్ యాదవ్, పూడూరు పాండు, వీరేష్, ప్రాణేష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్త తల్లి మృతికి సంతాపం

భూత్పూర్, జులై 13, ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ ఏడోవార్డు అమిస్తాపూర్‌కు చెందిన బీజేపీ కార్యకర్త ఎరగుంట నర్సింహులు తల్లి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెల్సుకున్న బీజేపీ జిల్లా నాయకుడు ఐదిండ్ల కెండ్యాల శ్రీనివాసులు మృతురాలి ఇంటికి వెళ్లి తన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా రు.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు రాజగోపాల్‌రెడ్డి, శివన్నగారి వెంకటేష్, పాల నర్సింహులు, శివన్నగారి భాస్కర్, కెండ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

భూత్పూర్, జులై 13, ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ లో తాగునీటి సమస్యపై పట్టణ ప్రజలు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)కు విన్నవించుకోగా, స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ తక్షణం మిషన్‌భగీరథ నీటి సరఫరా కోసం వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో మాట్లాడడంతో శనివారం అమిస్తాపూర్‌లో దాదాపు రెండు లక్షల లీటర్ల సామర్థ్యం కల్గిన వాటర్ ట్యాంక్‌నిర్మాణం కోసంసంబంధితఅధికారులు భూమిపూజ నిర్వహించారు.

అభివృద్ధి మా ధ్యేయం

గోపాల్‌పేట, జులై13 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి శుక్రవారం రోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ నివాసంలో బస చేశారు. శనివారం ఉదయం కొంకి వెంకటేష్ కూతురు వివాహానికి హాజరై మండల కేంద్రంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఎంపీ నిధుల నుండి మండల కేంద్రానికి అవసరమైన నిధులు ఏర్పాటు చేస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంటుకు రావాల్సిన నిధులను తీసుకువచ్చి మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తోడుగా ఉంటుందని తొందరలోనే రైతులకు తీపి కబురు తీసుకొస్తామన్నారు. ఉచిత బస్సుపై ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని మహిళలను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గోపాల్ పేట పర్యటన

గోపాల్‌పేట జులై 13 ప్రభాతవార్త : జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్ కొంకి వెంకటేష్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. గోపాల్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని రహదారులు వర్షం కారణంగా గుంతలు ఏర్పడి నీరు నీల్వ ఉండడంతో వాటిని మోర్రం పోసి పూడ్చ వలసిందిగా పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓలకు ఆదేశించారు. గ్రామంలో కూరగాయల మార్కెట్ కొరకు కావాల్సిన భూమిని గుర్తించాలన్నారు. అందుకు కావాల్సిన కొన్ని ప్రదేశాలను పరిశీలించారు. రామానంద తీర్థ మహిళల కుట్టుమిషను కేంద్రాన్ని పరిశీలించి అక్కడ వారి సౌకర్యాల పై చర్చించి ప్రస్తుతం ఉన్న ప్రదేశంలో వసతులు సరిగా లేకపోవడంతో వెంటనే స్పందించిఅట్టి ప్రదేశం నుంచివేరే ప్రాంతానికి మార్చాలని సూచించారు, ఇందుకు అనువైన కొన్ని ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలో స్మశాన వాటికి సరిపోవడం లేదని, గ్రామానికి దూరంగా ఉన్నది అన్ని గ్రామస్తులు తెలిపారు. అందుకు అనువైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఫిష్ మార్కెట్ ని సందర్శించి వాడుకలో లేనందున వాడుకలోకి తేవడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోపాల్‌పేటగ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై సుందరికారణలో భాగంగా గ్రామం ప్రారంభం నుండి చివరి వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ కోసం ప్రతిపాదనలు తయారు చేయమని గోపాల్‌పేట తహశీల్దార్ ని ఆదేశించడం జరిగింది.

బాల్య వివాహ చట్టంపై అవగాహన

బాల్య వివాహ చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉట్కూర్, జులై13 ప్రభాతవార్త: మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని కిశోర బాలికలకు బాల్య వివాహ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అమ్మాయిలను రక్షిద్దాం, అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా చూడాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు అన్నారు. విద్యకోసం ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నాయి. పిల్లల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1098 పని చేస్తుంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచబడతాయి. ఈ నంబర్ 24/7 పని చేస్తుంది. బాల్య వివాహాలు అరికట్టాలని సోషల్ మీడియా దుష్ప్రభావాలు తెలియ జేశారు. నేటి సమాజంలోవిద్యావశ్యకత, అమ్మాయిలుశారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత జీవితాన్ని ఏర్పర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో జెండర్‌స్పెషలిస్ట్ నరసింహా, అంగన్‌వాడి సెంటర్ టీచర్ మాణిక్యమ్మ, యశోదమ్మ, శ్వేత, కిశోర బాలికలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

మక్తల్, జులై 13 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలోని 8వ వార్డులో సిసి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికి, గుత్తేదారు పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే ఈ విషయమై చర్యలు తీసుకొని నిర్మాణాలను ప్రారంభించాలని స్థానిక కౌన్సిలర్ జి. ప్రసన్న బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలసి వినతి పత్రం అందించారు. సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ నిధుల నుంచి రూ. 15 లక్షలు మంజూరు చేయడంజరిగిందన్నారు. అఆగే మరో రూ.20 లక్షల నిధులు మంజూరైనప్పటికి పనులుచేపట్టడం లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

15న పంచాయతీ రాజ్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

సీఈఓ కాంతమ్మ

గద్వాల ప్రతినిధి జులై 13 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలోని పంచాయతీ రాజ్ మిసిస్ట్రీయల్ ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబం ధించిన కౌన్సిలింగ్ సోమవారం మధ్యాహ్నము 12.30ని.లకు జిల్లా ప్రజా పరిషత్, జోగులాంబ గద్వాల కార్యాలయము నందు జరుగు తున్నట్లు జడ్పి సీఈఓ కాంతమ్మ తెలిపారు. కావున అధికారులందరు హాజరుకాగలరని జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి కాంతమ్మ తెలిపారు.

ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

అయిజ జులై 13 ప్రభాతవార్త: మండలంలోని ఉప్పల క్యాంపు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కేశవరావు 24 ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. స్థానిక ఎస్సై విజయ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం అయిజ పట్టణంలోని ఉప్పల రోడ్డు సమీపంలో మంచినీటి ట్యాంకు ఆవరణలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడని ఆయన చెన్నై పట్టణంలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకుంటూ కొంతకాలంగా మానసిక వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చికిత్స నిమిత్తం పట్టణంలోని బంధువుల ఇంటి దగ్గరికి వచ్చి నివాసం ఉంటున్న సందర్భంలో శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడినట్టు వారు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

షాదీఖానా కబ్జా స్థలంను కాపాడండి

ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన ఎంఐఎం పార్టీ నాయకులు

గద్వాల ప్రతినిధి జులై 13 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు మున్నాభాష కలిసి వినతి పత్రం అందజేశారు. గద్వాల పట్టణంలోని బీడీ కాలనీలో షాదీఖానా స్థలంకబ్జా అవుతుందని కొందరు కబ్జాదారులు, కొత్తగా పట్టాలను పుట్టించి అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, ఈ భూమికి భద్రత కల్పించి స్థలాన్ని కాపాడాలని కోరారు. ఇందుకుగాను ఎమ్మెల్యే సానుకులంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

భూత్పూర్ ఎంజేపీ విద్యార్థినులకు టీడీ టీకాలు

తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న తండావాసులు

మోత్కులబండ తండాలో తీరనున్న విద్యుత్ సమస్య తిరుపతిరెడ్డిని సన్మానించిన తండావాసులు

కొడంగల్,జూలై 13ప్రభాతవార్త కొడంగల్ మండలం టేకుల్‌కోడ్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మోత్కులబండ తండాలో గతకొన్ని ఏళ్ళుగా వేధిస్తున్న విద్యుత్ సమస్య సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిల సహకారంతో తీరనుందని కాంగ్రేస్ ఎస్టీసెల్ అద్యక్షులు తార్యానాయక్ తెలిపారు.గతంలో తండాలో సింగిల్ ఫేస్ కరెంటు సరఫరా అవుతుండడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండేదని,విద్యుత్ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో త్రీఫేస్ కరెంట్ మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం పనులు పూర్తి కావడంతో విద్యుత్ సమస్య తీరనుందని తెలిపారు.ఈక్రమంలో శనివారం తార్యానాయక్ అద్వర్యంలో తండావాసులు హైద్రాబాద్‌లోని తిరుపతిరెడ్డి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తండావాసులు సమ్యానాయక్,గోపాల్‌నాయక్,నర్స య్యనాయక్,సికింద్రనాయక్,అంజిలప్ప తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత

ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

యాలాల జులై 13,ప్రభాతవార్త : విద్యుత్తు షాక్‌కు గురై ఓ గేదె మృత్యువాత పడింది.ఈ సంఘటన యాలాల మండలంలోని పగిడియాల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి... పగిడియాల గ్రామానికి చెందిన ముక్కిడినర్సిములు అనే రైతుకు చెందిన గేదెను గడ్డి మేతకోసం గ్రామానికి దగ్గర్లోనే ఓ పొలం వద్దకు తీసుకెళ్లారు.అక్కడ విద్యుత్తు స్థంబానికి వేళాడిన కరెంటు తీగకు గేదె తగలడంతో విద్యుత్తు షాక్ తగిలిఅక్కడిక్కడే మృత్యువాత పడింది.చూస్తూ ఉండగానే తమ గేదె కరెంటుషాక్‌కు గురైందని బాధితరైతు ఆవేదన వ్యక్తం చేశారు.మృత్యువాత పడ్డ గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతు తెలిపారు.ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.

బ్యాటరీల చోరీ

చిన్నశంకరంపేట,జూలై 13,ప్రభాతవార్త: మండల పరిది కొర్విపల్లి గ్రామంలో మూడు ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. కొర్విపల్లి గ్రామానికి చెందిన ఎల్లం,శ్రీకాంత్, మరో రైతు శుక్రవారం సాయంత్రం పొలాలను దున్ని వారి ట్రాక్టర్లను వ్యవసాయ పొలం వద్ద ఉంచి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం ట్రాక్టర్లను తీసుకెళ్లడానికి వచ్చివారికి బ్యాటరీలు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

సంగారెడ్డిలో సమావేశం అయిన టిపిటిఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

సంగారెడ్డి టౌన్, జులై 13, ప్రభాతవార్త: బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు వై అశోక్‌కుమార్, నాగారం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో ఉపాధ్యాయ భవన్‌లో టిపిటిఎఫ్ జిల్లా కమిటి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ లెప్ట్‌ఓవర్ ఖాళీలలో తదుపరి సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. బదిలీలలో ఐచ్చికాలలో జరిగిన పొరపాట్లను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో అక్రమ సస్పెన్షన్‌లను నివారించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, రాజారెడ్డి, సోమశేఖర్, నాగేశ్వర్, జీవన్‌రావు, కంరోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, నాసర్ పటేల్, విజయభాస్కర్, పాండురంగారెడ్డి, దుర్గం నర్సింలు, అశోక్‌కుమార్, బాబురావు ఇర్షాద్, జగదీశ్వరయ్య, దీపక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐసి చైర్మన్‌ను సన్మానించిన చైర్మన్ షేక్ ఖదీర్

రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త: రాష్ట్ర ఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డిని పట్టణానికి చెందిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదర్ శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించారు. హైద్రాబాద్‌లోని కార్యాలయంలో నిర్మల జగ్గారెడ్డిని కలుసుకుని శాలువాతో సత్కరించి పూల బొకేనే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గని, కాంగ్రెస్ నాయకులు చాంద్ పాషా, షేక్ అబ్దుల్ ఖయూం తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్‌కు రూ.20కోట్లు మంజూరు

హుస్నాబాద్‌రూరల్,జూలై13,ప్రభాతవార్త హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువును పర్యటక కేంద్రంగా మార్చడంతో పాటు పట్టణంలోని జంక్షన్‌ల అభివృద్ధి కోసం రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ టియూఎఫ్ఐడిసి నిధుల నుండి శుక్రవారం రోజున రూ 20కోట్ల రూపాయలు మంజూరు చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువుతో పాటు జంక్షన్‌ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం(పాలాభిషేకం) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రవిందర్,కోమటి స్వర్ణలత,పున్న లావణ్యసది,చిత్తారి పద్మరవిందర్,మ్యాదరబోయిన శ్రీనివాస్,బొల్లి కల్పన శ్రీనివాస్,వల్లపు రాజు,వాల సుప్రజనవీన్‌రావు,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,ఎండి అయూబ్ పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాల ప్రారంభించకపోతే ఆమరణ దీక్ష

నిరసన తెలుపుతున్న మండల బిఆర్ఎస్ నాయకులు

కడ్తాల్,జులై 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో కెజిబివి ఆశ్రమ పాఠశాలను ప్రారంభించాలని నిరసిస్తూ నిరాహార దీక్షకు పిలుపునిచ్చిన కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ 2024,25 విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయిపోవస్తున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా పాఠశాల ప్రారంభానికి నిర్లక్ష్యం వహిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిరాహార దీక్ష చేపట్టడానికి అన్ని సిద్ధం చేసుకున్న పార్టీ కార్యక్రమాన్ని పోలీసుల సహాయంతో భగ్నం చేయడం జరిగింది. ఇలాంటి దుశ్చర్యలు ప్రజాస్వామ్య దేశంలో చేయడం అమానుషమని పార్టీ నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. దేశంలో యువత చదువుకుంటేనే దేశం ముందుకు వెళుతుంది ఆ విషయాన్ని మరిచి కడ్తాల్ మండలంలోని కెజిబివి పాఠశాలను ఎందుకు ప్రారంభించకుండా మరిచిపోయారో అర్థం కావడం లేదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా పాఠశాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వెంటనే అప్పటి జడ్పీటిసి దశరథ్ నాయక్ పరిష్కరించడం కూడా జరిగింది. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం చేస్తున్న ఈ కాంగ్రెస్ నాయకులకు రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన రాజ్యాంగ బద్ధంగా శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్న మా నాయకులను పోలీస్ వారితో కట్టడి చేయించడం అరెస్టులు చేయడం తగదని తెలిపారు. అదేవిధంగా నిరాహార దీక్షకు పూనుకున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 17వ తేదీన ప్రారంభిస్తారని వార్తలు పంపించారు. ఆ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండలశాఖ ఆహ్వానిస్తుందని తెలిపారు. 17 తేదీన ప్రారంభించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్తామని వీలైతే విద్యార్థుల గురించి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి మా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విద్యార్థుల భవిష్యత్తు గురించి వెనుకాడబోమని తెలియజేశారు. ఎమ్మెల్యేకు కార్పొరేట్ పాఠశాలల మీద ఉన్న మక్కువ ప్రభుత్వ పాఠశాలల మీద లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మండలానికి మూడు కోట్ల యాభై లక్షలతో కెజిబివి పాఠశాలను మంజూరు చేసిందని తెలిపారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పాఠశాలను ప్రారంభించకుండా రాజకీయ చదరంగం ఆడుతున్నారని తెలిపారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు విద్యార్థులపై ప్రేమ ఉంటే వారి భవిష్యత్తు గురించి ఆలోచించి 17వ తేదీన ఖచ్చితంగా పాఠశాలను ప్రారంభించి వారి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ నరసింహారెడ్డి, యాదయ్య, సులోచన సాయిలు, పూజదేవా, మాజీ ఎంపిపి సువాలి పంతు, మాజీ ఎంపిటిసిలు బొప్పిడి గోపాల్, ప్రియ రమేష్, నాయకులు నరసింహ, లాయక్ అలీ, రమణ, వెంకటేష్, సురేష్, లింగం, కొట్యశ్రీను, పాండు, రమేష్, మహేష్, కిషన్‌రాజు, జగన్, మోబిన్, అంజిత్, తిరుపతి, వినోద్, యాదగిరి, రతన్, వినోద్, రామకృష్ణ, బాబా దాస్యకృష్ణ, రాజు, వెంకటేష్, కృష్ణ, మహేష్, శ్రీకాంత్, అంజి, చందు, యాదగిరి, గణేష్, శివ, లచ్చిరాం, చెన్నయ్య, స్థానిక నాయకులు విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుట్కా పాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నిషేధిత గుట్కా పాకెట్లను విక్రయిస్తే చర్యలు : ఎస్ఐ

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త ప్రభుత్వం నిషేదించిన గుట్కా పాకెట్లను విక్రయిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. ఎస్ఐగిరి తెలిపిన వివరాల ప్రకారం..శనివారం మండలంలోని సిద్దన్న మడుగుతాండా దగ్గర కానిస్టెబుల్లు మున్నయ్య, రవికుమార్ బ్లూకోల్ట్ విధులు నిర్వహిస్తుండగా తట్టెపల్లి నుంచి తాండూరు వైపు ప్యాసింజర్ ఆటో టిఎస్34టిబి6252లో రవాణ చేస్తుండగా అందులో కొన్ని అనుమానపు సంచులు కనబడగా అట్టి సంచులను తనిఖీ చేయగా మొత్తం 26855 గుట్కా పాకెట్లు లభించాయి. వాటి విలువ సుమారు 61 వేల530 రూపాయిలు ఉంటుందని అన్నారు. పాకెట్లను తరలిస్తున్న వ్యక్తి వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం రాస్నం గ్రామానికి చెందిన అబ్దుల్ ఖరీం అని తెలిపారు.అబ్దుల్ ఖరీంను విచారించగా కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి గుట్కా పాకెట్లను తీసుకువస్తున్నట్లు చెప్పారు. నిషేదిత గుట్కా పాకెట్లను తరలించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త: విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి బాధితకుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కే.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న పంచాయతీ కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న జీవో 51ను రద్దు చేయకుండా నిర్లక్షం చేయడం వల్ల కార్మికులు అనేక ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇందూరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు వెంకటప్ప విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో అతడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనిడిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి భాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. మృతుడి భార్య సత్తెమ్మకు అంత్యక్రియల కోసం ప్రభుత్వం నుంచి రూ. 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యంపిటి రమేష్, మాజీ యంపిటిసి పటేల్ ప్రవీన్, అంబరప్ప, శ్రీనివాస్, చిన్న, శ్రీను బందెప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన చైర్మెన్, వైస్ చైర్మెన్

విద్యార్థులను పరామర్శిస్తున్న చైర్మెన్, వైస్‌చైర్మెన్

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం కందనెల్లితాండాకు చెందిన విద్యార్థులు మద్యాహ్న భోజనం తిని వాంతులు చేసుకోవడంతోవారిని తాండూరు మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో చేర్పించిన సంగతి తెలిసిందే. శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిఆదేశాల మేరకుకోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి.అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, తహసిల్దార్ కిషన్‌తో కలిసి విద్యార్థులను పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుకోటపల్లి బందెప్ప, మంబాపూర్ మైపూస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్దిపేటలో హరీష్‌రావు పర్యటన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఈనెల 14న సిద్దిపేటలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ప్రతిష్టించబడిన పోచమ్మ అమ్మవారిని దర్శించుకుంటారు. 11.30కి చిన్నగుండవెల్లిలో మాజీ ఎంపిపి మెరుపుల సరస్వతి విగ్రహాన్ని అవిష్కరిస్తారు. 1 గంటకు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో టెన్త్‌లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం చేస్తారు. 3 గంటలకు వెంకటేశ్వర దేవాలయం వద్ద జగన్నాథ రథ యాత్ర ప్రారంభిస్తారు.

నేడు ఎంపి శెట్కార్‌కు సన్మానం

జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త: ఈ నెల 14వ తారీఖు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్‌కు పట్టణంలోని బసవేశ్వర ఫంక్షన్ హాల్‌లో జహీరాబాద్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేసినట్లు లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, ప్రధాన కార్యదర్శి రేకుళ్లి సుభాష్‌లు తెలిపారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమనికోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ మెథడిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో చర్చి వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్.నారాయన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డిమాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం అందించి వారికి మందులు, మాత్రలు ఇవ్వడం హర్షనీయమని అన్నారు.ఉచిత వైద్యం అందించిన మెథడిస్ట్ చర్చి సభ్యులకు, వైద్యులకు అభినందనలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినీయోగం చేసుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి,సి.ఆనందం,సిరత్నయ్య, యువనాయకులు మైపూస్, కిరణ్,మోహిద్, ముజాయిద్దిన్, డాక్టర్లు హేమలత, ప్రవీన్, హలేన్, రేవ.ఆర్, శామ్యుల్,కే,జనార్ధన్,జి.తిమోతి, మెథడిస్ట్ చర్చి అధ్యక్షులు వరకుమార్, పాస్టర్లు బి.సంపత్‌కుమార్, కే.విజయ్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

జూన్ 15న సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేద్దాం

-బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ మాజీ అధ్యక్షులు

విలేఖరులతో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు

న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త: తెలంగాణలో సమగ్ర కులగణన జరిపి స్థానిక సంస్థల ఎన్నకల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తారీఖున నిర్వహించే సెక్రటేరియట్ ముట్టడిని ప్రతి బిసి వ్యక్తి విజయవంతం చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, మల్గి తాజీ మాజీ సర్పంచ్ జెట్గొండ మారుతి అన్నారు. చలో సెక్రటేరియట్‌కు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని మారుతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకకులు మాణిక్, శాంత్‌కుమార్, బాబు నగేష్, రాకేష్, నాయి సంఘం నాయకులు అంజన్న, కుమ్మరి సంఘం నాయకులు పండరి, యాదప్ప, గౌడ సంఘం నాయకులు జగన్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి పూజల్లో పాల్గొన్న ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్

ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో వారాహి దేవి అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్

న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త: మండలంలోని ముంగి గ్రామ శివారులోని గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు పక్కలోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించిన వారాహి దేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకున్న సురేశ్‌కుమార్ శెట్కార్‌ను ఆశ్రమ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేట, జులై 13, ప్రభాతవార్త: మండలంలోని ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాతను శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శశిధర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శశిధర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు దుర్గాదాస్, ఎఫ్ఎస్‌సి ఎస్ మాజీ డైరెక్టర్ వెంకోబా, మండల యాదవ సంఘం అధ్యక్షులు కురుమ గోపాల్ ఉన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ

ఈనెల 17న కెజిబివి పాఠశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

కడ్తాల్,జులై 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, నాయకులు మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలోని రూ.3.50 కోట్లతో అధునాతన సదుపాయాలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయ పాఠశాల భవనాన్ని ఈనెల 17న బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల భవన ప్రారంభ కార్యక్రమం అనంతరం సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి మంత్రి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారత భవిష్యత్ అన్నారు. అన్ని విద్యా సంస్థల్లో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పెద్దపీట వేస్తూ కల్వకుర్తి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకూ కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, బిక్యానాయక్, హన్మానాయక్, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదయ్యగౌడ, లక్ష్మన్ నాయక్, జంగిర్‌బాబా, లక్ష్మయ్య, జోహార్‌లాల్, మల్లేష్‌గౌడ్, రామకృష్ణ, ఇమ్రాన్‌బాబా, హిరసింగ్, శబ్బు పాల్గొన్నారు.

వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య కార్మికులు

కొల్చారం, జూలై13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు గత ఏడు నెలల నుంచి వేతనాలు రావడం లేదని, తమ కుటంబ పోషణ భారంగా మారిందని పారిశుద్ధ్య కార్మికులు గడ్డం చంద్రయనయ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పారిశుద్ధ్య కార్మికులు గడ్డం చంద్రయ్య, గడ్డం రవిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు విధుల నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, ఏడు నెలలుగా తమకు వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామన్నారు. రోజు పొద్దున్నే లేచి గ్రామంలోని పురవీధుల్లో రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేసి, మురికి కాలువలను శుభ్రం చేసి, ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తనే సేకరించి డంపుయార్డుకు చేరవేస్తున్నామని అన్నారు. మా పారిశుద్ధ్య కార్మికులపై దయ తలచి వేతనాలు ఇప్పించాలని కొల్చారం, ఎంపీడీవో, ఎంపీవోలకు మెమోరాండం సమర్పించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పంచాయితీ కార్యదర్శి అంజయ్యకు తమ గోడు విన్నఇంచుకున్నామని, తమకు ఎటువంటి ఆధారం లేదని, జీతంతోనే కాలం వెళ్లదీస్తున్నామని అన్